నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

బుధవారం 13 డిసెంబర్ 2023 | WEDNESDAY, DECEMBER 13, 2023 | NIZAMABAD | పేజీలు : 8 PAGES

## ఆర్మూర్ బల్దియా చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

- కలెక్టర్‌కు నోటీసు అందజేసిన 24 మంది కౌన్సిలర్లు
- చర్చనీయాంశమైన రాజకీయ పరిణామాలు
- గతంలోనూ ఇదే పరిస్థితి..
- అప్పట్లో పరిస్థితులను చక్కదిద్దిన మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

వివరాలు 8లో






# శివారు ప్రాంతాల్లో డ్రోన్ నిఘా

- నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట
- శివారు ప్రాంతాలపై ప్రత్యేక నజర్
- అల్లర్లకు పాల్పడే వారిపై కేసులు నమోదు
- డ్రోన్ కెమెరాలతో పోలీసుల పకడ్బందీ పర్యవేక్షణ
- శోభాయాత్రలు, ర్యాలీలపై సైతం నిఘా

**జిల్లాలో** నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని గ్రామాలు, మండలాలు, పట్టణ శివారు, అటవీ ప్రాంతాల్లో నేరాలకు పాల్పడే వారిని డ్రోన్ సహాయంతో గుర్తిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలాలకు వెళ్లకుండా తాము ఉన్నచోటు నుంచే పసిగడుతున్నారు. ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు.

–నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 12

వివరాలు 3లో

# ఆటోవాలా.. బతుకు డీలా..

**మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆటోడ్రైవర్లపై ప్రభావం**

- రోడ్డున పడుతామంటున్న ఆటోవాలాలు..
- ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్
- కాంగ్రెస్ ప్రభుత్వం తమ పొట్టకొట్టిందంటున్న ఆటో యూనియన్లు

-వివరాలు 5 లో..



**ఆర్టీసీ బస్సుల్లో** మహిళలకు ఉచిత ప్రయాణ పథకం తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్నదని ఆటోవాలాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కేవలం పురుషులు మాత్రమే ఆటోల్లో ప్రయాణిస్తే తమకు గిట్టుబాటు కాదని, వచ్చే ఆదాయం పెట్రోల్, డీజిల్ పోయడానికే సరిపోతుందని, దీంతో కుటుంబ పోషణ భారమవుతుందని ఆందోళన చెందుతున్నారు. తమకు ప్రత్యామ్నాయం చూపాలని, లేదంటే కుటుంబాలు వీధిన పడతాయని పేర్కొంటున్నారు.

– కామారెడ్డి, డిసెంబర్ 12

# జాగ్రత్తగా నడపండి..

వివరాలు 4లో



- పంట పొలాల పనుల్లో
- 37శాతం వాహన ప్రమాదాలు ట్రాక్టర్లవే
- ట్రాక్టర్ల పల్టీతో తరచూ రైతులు, డ్రైవర్ల మృత్యువాత
- అవగాహన, అప్రమత్తతోనే ప్రమాదాల నివారణ
- యాసంగిలో మొదలైన ట్రాక్టర్ల వినియోగం